


మిర్యాలగూడ ప్రజా ఆశీర్వాద సభా వేదికపై సీఎం కేసీఆర్, మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు ఎంసీ కోటిరెడ్డి, మధుసూదనాచారి, ట్రైకార్ చైర్మన్ రాంచందర్‌నాయక్, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి

# మిర్యాలగూడ మనదే..

## బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభకు పోటెత్తి మద్దతు తెలిపిన జనం

### సీఎం కేసీఆర్ సభ గ్రాండ్ సక్సెస్



మిర్యాలగూడ సభలో ప్రసంగిస్తున్న సీఎం కేసీఆర్, నమస్కరిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి భాస్కర్‌రావు

మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్‌పీ క్యాంప్ గ్రౌండ్‌లో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు ఆధ్వర్యంలో మంగళ వారం నిర్వహించిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభ గ్రాండ్ సక్సెస్ అయ్యింది. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసంగం వినేందుకు నియోజకవర్గం నుంచి పార్టీ శ్రేణులు, జనం అంచనాకు మించి తరలి రావడంతో సభా ప్రాంగణం కిక్కిరిసింది. వివిధ ప్రాంతాల నుంచి యువత ద్విచక్ర వాహనాలతో ర్యాలీగా వచ్చారు. ఎన్ఎస్‌పీ గ్రౌండ్ నిండిపోవడంతో జనం బయట నిలబడి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసంగాన్ని ఆసక్తిగా విన్నారు. సీఎం ప్రసంగానికి ఈలలు, చప్పట్లతో జనం మద్దతు పలికారు. పట్టణంలోని ప్రధాన వీధులు, ముఖ్య కూడళ్లలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ తోరణాలు, ఫ్లెక్సీలు, కటౌట్లతో మిర్యాలగూడ గులాబీమయమైంది. కళాకారుల ఆటాపాట సభికులను ఉత్సాహపరిచాయి. ప్రజా ఆశీర్వాద సభ విజయవంతం కావడంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో కొత్త జోష్ నెలకొంది.
– మిర్యాలగూడ, అక్టోబర్ 31





సీఎం కేసీఆర్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలుకుతున్న బీఆర్ఎస్ నాయకుడు నల్లమోతు సిద్ధార్థ



మిర్యాలగూడ ప్రజా ఆశీర్వాద సభకు పెద్ద సంఖ్యలో హాజరైన బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు



సభా వేదికపై నృత్యం చేస్తున్న మహిళా నాయకులు



కళాకారుల ధూంధాం

